EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శనివారం
05-07-2025
పేజీలు: 02




# విశాఖలో కొకైన్ డ్రగ్స్ కలకలం..!!

- డ్రగ్స్ మాఫియాపై విశాఖ పోలీసుల ఉక్కు పాదం
- సిపి ఆదేశాలతో రంగంలోకి దిగిన స్పెషల్ ఈగల్ టీం పోలీసులు..!
- పోలీసుల అదుపులో ఐదుగురు వ్యక్తులు..!
- ఇందులో ఒకరు నైజీరియా కు చెందిన వ్యక్తి ఉన్నట్లు సమాచారం
- భారీగా కొకైన్ స్వాధీనం తదుపరి విచారణ కోసం త్రీ టౌన్‌కు అప్పగింత
- మాఫీయాలకు హడలెక్కిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ





మేజర్ న్యూస్: క్రైం బ్యూరో: విశాఖ నగరంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న డ్రగ్స్ మాఫియా పై విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆధ్వర్యంలో విశాఖ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. డ్రగ్స్ ని పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతే కాదు డ్రగ్స్ మాట వినపడద్దని ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్ ను కట్టడి చేసేందుకు వెనుకాడ వద్దని సీపీ అధికారులకు కరాకండిగా చెప్పారు. అంతేకాకుండా స్కూల్ నుండి కాలేజీ ల స్థాయి వరకు చేరిపోయిన డ్రగ్స్ ని నియంత్రణ చేయకపోతే భవిష్యత్తు తరాలు పూర్తిగా నాశనం అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ మాఫియా పై పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు.ఈ క్రమంలో తాజాగా విశాఖ నగరంలో ఐదుగురు వ్యక్తులను కొకైన్ తో పట్టుకున్నట్లు తెలుస్తోంది.ఇందులో ఒకరు నైజీరియా కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పక్కా సమాచారంతో శనివారం ఉదయం పోలమాంబ ఆలయ సమీపంలో గల అపార్ట్మెంట్లో ఈగల్ స్పెషల్ టీం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఐదుగురుని పట్టుకున్నట్లు భోగట్టా.వీరి వద్ద నుంచి భారీగా కొకైన్ ను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పట్టుకున్న నిందితుల్లో నైజీరియా ఉన్నట్లు తెలుస్తోంది. మరో నలుగురు స్థానికులుగా గుర్తింపు. మొన్నటి వరకు విశాఖ ను షేక్ చేసిన బెట్టింగ్ మాఫీయా పై ఉక్కుపాదం మోపిన సిపి, నేడు డ్రగ్స్ భూతం పై కూడా దృష్టి సారించారు. దీంతో స్పెషల్ ఈగల్ టీం పోలీసులు విశాఖలో ఎక్కడకక్కడ జల్లెడు పడుతున్నారు. డ్రగ్స్ మాఫియా ఆట కట్టించేందుకు సిపి ఆదేశాలతో పూర్తిస్థాయిలో రంగంలోకి దిగారు. పోలమాంబ ఆలయం సమీపంలో గల అపార్ట్మెంట్లో డ్రగ్స్ మాఫియా కి చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు డ్రగ్స్ పై ప్రత్యేక విచారణ కోసం త్రిటౌన్ పోలీసులకు అప్పగించారు.

**గుట్టు చప్పుడుగా డ్రగ్స్ దందా..**

విశాఖలో గుట్టుచప్పుడుగా డ్రగ్స్ దందా కొనసాగుతుంది. యువతను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ ను విక్రయిస్తు న్నారు. పాఠశాలలు, కళాశాలలు సమీపంలో కాపుకాసి విద్యార్థులకు మొదట తక్కువ ధరకే డ్రగ్స్ విక్రయిస్తూ వారిని డ్రగ్స్ బానిసలుగా మారుస్తున్నారు. డ్రగ్స్ కు బానిసైన యువత ఆ మత్తులో పలు నేరాలకు పాల్పడుతూ సంఘ విద్రోహక శక్తులుగా మారుతున్నారు. చిన్న వయసులోనే నేరస్తులుగా మారుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాఫియాను కూకటి వేళ్ళతో పెకిలించేందుకు విశాఖ సిపి సన్నద్ధమయ్యారు.

**విశాఖలో ఆసాంఘిక కార్యకలాపాలపై సీపీ పంజా..**


విశాఖలో ప్రశాంత వాతావరణ నెలకొల్పేందుకు విశాఖ సిపి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో విశాఖ నగరంలో ఎక్కడకక్కడ నిఘాను మరింత పెంచారు. మరింతగా భద్రత ఏర్పాట్లు చేశారు. అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నేరస్తులను పట్టుకుంటున్నారు. విశాఖలో ఆసాంఘి క కార్యకలాపాలపై సీపీ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తన దూకుడు చర్యలతో నేరస్తులను హడలెక్కిస్తూ న్నారు. యువతను టార్గెట్ గా చేసుకొని డ్రగ్స్ అమ్మేందుకు సిద్ధమైన ముఠాలకు చెక్ పెట్టేందుకు సన్నద్ధమయ్యారు. ఇతర రాష్ట్రాల నుండి నగరంలో పాగా వేసి గుట్టుగా డ్రగ్స్ వ్యాపారం చేస్తున్న వారిని పట్టుకునేందుకు సిద్ధమయ్యారు.



## రేవంత్.. మేము చర్చకు రెడీ


### నీకు దమ్ముంటే 8వ తారీఖు నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు రా!

బీఆర్ఎస్ నేతల గుడ్డలు ఊడదీసి కొడతామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. రైతులకు నిజమైన న్యాయం చేసింది తామే అన్నారు. ఆయన ఏమన్నారో.. ఆయన మాటల్లోనే... "తెలంగాణలో రైతు రాజ్యం తెచ్చిందెవరో ప్రజలకు తెలుసు. వ్యవసాయాన్ని పండుగ చేశాం. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ పేరుతో ప్రజల ముందుకు వెళ్లాం. జగమెరిగిన సత్యాన్ని అర్థం చేసుకోలేని వాళ్లను చవట అంటారు. నిజం తెలిసీ ఒప్పుకోని వారిని రేవంత్ రెడ్డి అంటారు. కనిపించే దాన్ని చూస్తూ, చూడనట్లు నటించే వారిని రేవంత్ రెడ్డి అంటారు. ఆయన సభ పెడితే, నాలుగు బూతులు, 5 ఛాలెంజులు, 2 గుడ్డలు ఊడదీస్తా అనే షరా మామూలు డైలాగులు.. ఇలా 18 నెలలుగా టైమ్ పాస్ కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పడైనా మేము చర్చకు రెడీ. సీఎంకి కేసీఆర్ అంత లేదు.. మేము చర్చకు ఎప్పుడూ రెడీ.. ఎక్కడికి రమ్మంటే, అక్కడికి వెంటనే వస్తాం. మాకు ప్రిపరేషన్ అవసరం లేదు. పదేళ్లుగా మేము ప్రిపేర్ అయి ఉన్నాం" అని కేటీఆర్ అన్నారు. రైతుల సంక్షేమంపై చర్చించేందుకు రేవంత్ రెడ్డికి 72 గంటల సమయం ఇచ్చారు కేటీఆర్. చేసినవాటిపై ప్రిపేర్ అయ్యేందుకు ఈ టైంలో ఇచ్చినట్టు పేర్కొన్నారు. "8వ తేదీ ఉదయానికి ప్రెస్‌క్లబ్‌లో ఉంటాను. రేవంత్ రెడ్డి ఒక్కడు వస్తారో, మంత్రివర్గాన్ని తీసుకొస్తారో వాళ్ల ఇష్టం. కార్యకర్తలతో వచ్చినా రెడీ. రేవంత్ రెడ్డికి కుర్చీ వేసి పెడతాం. ఆయన కోసం ఎదురు చూస్తాం. అక్కడ కాదు అనుకుంటే రాష్ట్రంలో ఎక్కడైనా నేను చర్చకు సిద్ధమే. అసెంబ్లీలోనా, లేదా కొండారెడ్డి పల్లెలో, చింతమడకలో ఎక్కడైనా సిద్ధంగా ఉన్నాం." అని సవాల్ చేశారు.



## ఉదయం పెళ్లి.. మధ్యాహ్నం ప్రియుడితో పారిపోయిన వధువు

ఉదయం పెళ్లి చేసుకొని మధ్యాహ్నం ప్రియుడితో వధువు పారిపోయింది. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్రం చెన్నెలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. . బర్మా కాలనీ చెందిన విజయ్ కుమార్ అనే యువకుడు, అంబేడ్కర్ నగర్‌కు చెందిన అర్చన అనే యువతిని వివాహం చేసుకున్నాడు. ఉదయం పెళ్లి చేసుకోగా సాయంత్రం రిసెప్షన్ ఉండడంతో బ్యూటీ పార్లర్‌కు వెళ్తున్నానని అర్చన తన కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వెళ్లింది. ఆమె ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వస్తుంది. ఆమె కోసం వెతకగా ఎక్కడా కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా తన ప్రియుడితో కలిసి తిరువిగనగర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. వరుడు విజయ్ కుమార్‌కు క్షమాపణ చెప్పి ప్రియుడితో వెళ్లిపోయింది. ఈ విషయం ముందే చెబితే పెళ్లి చేసుకునే వాళ్లం కాదు కదా? అని వరుడు బంధువులు గొడవకు దిగారు. వధువు కుటుంబ సభ్యులు పెళ్లికి అయ్యే ఖర్చులు ఇస్తామని చెప్పడంతో వరుడు బంధువులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రియుడితో కలిసి భర్తను భార్య చంపనందుకు విజయ్ సంతోషంగా ఉండాలని నెటిజన్లు కోరుతున్నారు.



## ఫ్రెండ్స్ అవమానించారని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌కు చెందిన కాటిపెల్లి నిత్య(21) హైదరాబాద్‌లోని KPHB కాలనీలోని ఓ హాస్టల్‌లో ఉంటూ బీటెక్ 3rd ఇయర్ చదువుతోంది. ఇటీవల నిత్యను చదువులో వెనుకబడ్డావంటూ స్నేహితులు వైష్ణవి, సంజన అవమానించారు. ఇంటికి వెళ్లిన నిత్య ఈ నెల 2న గడ్డి మందు తాగగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతు రాలి కుటుంబసభ్యుల ఫిర్యాదుతో వైష్ణవి, సంజ నలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ తెలిపారు.



## మరో ఆఫర్ కొట్టేసిన పూజా హెగ్డే!


టాలీవుడ్ లో కొన్నాళ్ల కితం వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ తో అదరగొట్టిన స్టార్ హీరోయిన్స్ లో పూజా హెగ్డే కూడా ఒకరు. మరి పూజా హెగ్డే హీరోయిన్ గా మళ్ళీ కొంత కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్ పై బిజీగా మారింది. అయితే ఎక్కువగా తమిళ్ లోనే సినిమాలు చేస్తున్న పూజా హెగ్డే రీసెంట్ గానే 'రెట్రో' సినిమాలో సూర్య సరసన కనిపించింది. ఇక ఇవి కాకుండా తమిళ్ లోనే కూలీ, ఇంకా జన నాయగన్ లాంటి భారీ సినిమాల్లో కూడా ఆమె నటించిన సంగతి తెలిసిందే. మరి ఈ ప్రాజెక్ట్ లు కాకుండా మరో సాలిడ్ ప్రాజెక్ట్ ని ఆమె పట్టేసినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. దీని ప్రకారం పూజా హెగ్డే నెక్స్ట్ హీరో ధనుష్ సరసన కనిపించనున్నట్టుగా తెలుస్తుంది. ధనుష్ లేటెస్ట్ గా కుబేర తో హిట్ కొట్టాడు అలాగే తన హిందీ సినిమా ఒకటి పూర్తి చేసుకున్నాడు. మరి ఫైనల్ గా తన నెక్స్ట్ సినిమా కోసం కూడా సిద్ధం అవుతుండగా అందులో పూజా నటించనున్నట్టు ఇపుడు తెలుస్తుంది. ఇక దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## పెంపుడు కుక్కల పెంపకంపై సూరత్‌లో కఠిన ఆంక్షలు

పెంపుడు జంతువులను ఇష్టపడే వారికి సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. ఇంట్లో ఒక కుక్కను పెంచుకోవాలంటే, ఏకంగా 10 మంది ఇరుగుపొరుగు వారి నుంచి ఎన్ఓసీ తీసుకోవాలంటూ కొత్త నిబంధనను తెరపైకి తెచ్చింది. ఈ మేరకు అధికారులు కీలక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నిబంధన కేవలం ఇండిపెండెంట్ ఇళ్లకే పరిమితం కాదు. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారైతే, ఆ భవన సంక్షేమ సంఘం ఛైర్‌పర్సన్, కార్యదర్శి నుంచి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కార్పొరేషన్ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ రెండు పత్రాలను సమర్పిస్తేనే పెంపుడు కుక్కను ఇంట్లో ఉంచుకునేందుకు వీలుంటుంది.ఈ కఠినమైన నిబంధనలను తీసుకురావడానికి గల కారణాన్ని కూడా అధికారులు వివరించారు. గత మే నెలలో నగరంలో ఓ చిన్నారి కుక్క దాడిలో ప్రాణాలు కోల్పోయిందని, అటువంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కొత్త నిబంధన స్థానికంగా పెంపుడు జంతువుల యజమానుల్లో చర్చనీయాంశంగా మారింది.



## చెల్లితో ఫోన్‌లో మాట్లాడుతున్నాడని చంపేసి..



చెల్లితో ఫోన్‌లో మాట్లాడుతున్నాడని ఓ యువకుడిని ఆమె సోదరుడు హత్య చేసి మట్టి దిబ్బలో పాతిపెట్టాడు. ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. . పి వేమవరం గ్రామంలో నొక్కు వెంకట రమణ-స్వరూప దంపతులకు కిరణ్ (19) అనే కుమారుడు ఉన్నాడు. గత 27న కిరణ్ ఇంట్లో బయటకు వెళ్లి రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు చేశారు. కూలీ డబ్బులు ఎక్కువ ఇచ్చాడని తాను మందలించడంతోనే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన నులతకట్టు కృష్ణ ప్రసాద్ తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. 20 రోజుల క్రితమే గ్రామానికి వచ్చాడు. తన చెల్లితో కిరణ్ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతున్నాడు. కిరణ్‌ను తన చెల్లితో మాట్లాడవద్దని కృష్ణ బెదిరించాడు. జూన్ 24న కృష్ణ తన స్నేహితుడు వినోద్‌తో కలిసి కిరణ్ చంపేయాలని ప్లాన్ వేసుకున్నారు. ప్లాన్‌లో భాగంగా పార్టీ ఇస్తున్నానని బ్రహ్మానందపురం రమ్మని కిరణ్ కు వినోద్ కబురు పంపాడు. జగనన్న లేఔట్‌లో తీసుకెళ్లి కిరణ్ తలపై కృష్ణ, వినోద్ కర్రలతో కొట్టారు. అనంతరం గొంతునులిమి హత్య చేశారు. మృతదేహాన్ని మట్టిదిబ్బలో పూడ్చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రెండు రోజుల తరువాత కృష్ణ హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. ఈ విషయం బయటకు తెలుస్తుందనే భయంతో వినోద్‌ను కృష్ణ వెంటపెట్టుకొని విఆర్ఒ వద్ద లొంగిపోయారు. తామే హత్య చేశామని చెప్పడంతో విఆర్ఒ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తమ కుమారుడిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. కన్న కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## గాల్వాన్ నుండి సల్మాన్ ఖాన్ ఫస్ట్ లుక్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఇటీవలే 'సికందర్' లో చివరిగా కనిపించరు. ఈ సినిమా ప్రేక్షకులని ఆకట్టుకోవటంలో విఫలమయ్యింది. ఇప్పుడు నటుడు 'గాల్వాన్' అనే చిత్రాన్ని ప్రక్కటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా యొక్క మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేసారు. భయంకరమైన గాల్వాన్ వ్యాలీ ఘర్షణ నుండి ప్రేరణ పొందిన ఈ చిత్రం భారతదేశ సైనిక చరిత్రలో కీలకమైన క్షణాన్ని అన్వేషిస్తుంది. పోస్టర్‌లో, సల్మాన్ తీవ్రంగా కనిపిస్తాడు. రక్తం నిండిన ముఖం, కమాండింగ్ మీసాలు మరియు జాతీయ అహంకారంతో కళ్ళు మెరుస్తున్నాయి.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## కూలిన బొగ్గు గని.. ఒకరు మృతి

జార్ఖండ్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బొగ్గు గని కూలింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. చాలా మంది అందులో చిక్కుకుపోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రామ్‌గఢ్ జిల్లాలోని కర్మ ప్రాంతంలోని బొగ్గు గనిలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం తెల్లవారుజామున సమయంలో కొందరు స్థానికులు అక్కడ అక్రమంగా బొగ్గు తవ్వకాల్లో పాల్గొన్నట్లు కుజు పోలీస్ అవుట్‌పోస్ట్ ఇన్‌ఛార్జి అశుతోష్ కుమార్ సింగ్ తెలిపారు. ఆ సమయంలో గనిలోని కొంత భాగం కుప్పకూలిపోయినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. చాలా మంది చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక, రక్షణ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.



## టెక్సాస్ లో 24 మంది మృతి

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గ్వాడాలు పే నది తీరంలో క్రిస్టియన్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌లోని భారీగా వరదలు రావడంతో 20 నుంచి 25 మంది బాలికలు గల్లంతయ్యారు. దీంతో బాలికల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పడవలు, హెలికాప్టర్ల సహాయంతో రెస్క్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.




# నాలాల్లో చెత్తను తొలగిస్తున్న హైడ్రా

చెత్తతో నాలాలు పూడుకుపోయాయి. కల్వర్టులు జామయ్యాయి. ఏ కల్వర్టును కదిపినా టన్నుల కొద్ది చెత్త బయటపడుతోంది. కొన్ని చోట్ల నాలా ఆనవాళ్లే లేని పరిస్థితి. మ్యాన్‌హోళ్ల మూతలు తీస్తే.. ఇసుక మేటలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో వర్షం నీరు వెళ్లే పరిస్థితి కనిపించడంలేదు. అందుకే హైడ్రా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్(ఎంఈటీ)లు 150, హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు 51 కలసి నాలాలు, కల్వర్టుల వద్ద పూడిక తీత పనులకు ప్రాధాన్యతనిచ్చాయి. వర్షం లేని ఖాళీ సమయాన్ని హైడ్రా సమర్థవంతంగా సద్వినియోగం చేసుకుంటోంది. నాలాల్లో పూడిక తీసే పనులను చేపట్టింది. ఈ క్రమంలో పూడిక తీస్తుంటే కొన్ని చోట్ల టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త బయట పడుతోంది. యూసుఫ్‌గూడ పరసరాల్లోని మధురానగర్వ, కృష్ణానగర్ వద్ద వరద కాలువలో పేరుకుపోయిన చెత్తను హైడ్రా బృందాలు తొలగించాయి. గచ్చిబౌలిలోని జనార్దన్‌రెడ్డి నగర్‌లోని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను హైడ్రా తొలగించింది. కాప్రా సర్కిల్ వార్డు నెం.2 మార్కండేయ కాలనీలో నాలా క్యాచ్‌పిట్ ఏరియాలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలో ఆర్‌సీఐ రోడ్డు, మితిలానగర్ దగ్గర మంత్రాల చెరువు నుంచి జిల్లెలగూడ చెరువు కు వెళ్లే నాలా లో ఉన్న పూడికను హైడ్రా డీఆర్ ఎఫ్,ఎంఈటీ బృందాలు జేసీబీ ద్వారా తొలగించాయి. వర్షాలు లేని సమయంలో ఖాళీగా ఉండకుండా హైడ్రా ఆ సమయాన్ని వరద నివారణకు చేపట్టే చర్యలపై దృష్టి పెడుతోంది. పరిధులు గీసుకొని ఉండకుండా 150 హైడ్రా మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, 51 హైడ్రా డీ ఆర్ ఎఫ్ బృందాలు నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనుల్లో నిమగ్నం అవుతున్నాయి. ఈ క్రమంలోనే జీహెచ్‌ఎంసీ పరిధిలోని 940 కల్వర్టుల వద్ద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్/ క్యాచ్ పిట్‌ల వద్ద చెత్త/సిల్ట్ ను తొలగించి వరద ప్రవాహానికి ఆటంకం లేకుండా చేస్తున్నాయి. సిల్ట్/చెత్త తొలగింపులో జీహెచ్‌ఎంసీకి హైడ్రా మద్దతు ఇస్తోంది. ప్రధానంగా క్యాచ్‌పిట్‌లు, కల్వర్టులు, ఇతర తీవ్రమైన సమస్యాత్మక ప్రాంతాలపై హైడ్రా దృష్టి పెడుతుంది. ఈ పాయింట్ల వద్ద చెత్త/సిల్ట్ తొలగించడం వల్ల నీటి ప్రవాహాన్ని బాగా మెరుగుపరుస్తోంది. అదనంగా, నాలాలపై ఆక్రమణలను తొలగించడానికి స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఇంజనీర్లు, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ బృందాలతో కలిసి హైడ్రా పనిచేస్తోంది. ఇవన్నీ నీటి నిల్వ/ముంపు/ముంపు సమస్యలను చాలా వరకు తగ్గిస్తాయి.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట చెడ్డీపై బాధితుడి నిరసన

అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ భూ బాధితుడు వినూత్న నిరసన చేపట్టాడు. తన ఒంటిపై ఉన్న షర్టు, ఫ్యాంటును విప్పేసి చెడ్డీపై కార్యాలయం ప్రధాన గేటు ఎదుట కూర్చుని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ఏళ్లుగా కార్యాలయం చుట్టూ



తిరుగుతున్న తనకు న్యాయం జరుగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అతడిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. చంపాపేటకు చెందిన శంకర్‌రెడ్డి 2000లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారంలోని సర్వే నంబర్ 109,110లో 6 ఎకరాలను 99 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నాడు. అనంతరం 2002లో సదరు భూమిని కొనుగోలు చేసేందుకు పట్టాదారుల వద్ద అగ్రిమెంట్ చేసుకున్నాడు. ఇద్దరి మధ్య భూ వివాధం తలెత్తడంతో ఇరువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ద్వారా ఫీజు చెల్లించి 2016లో శంకర్‌రెడ్డి 6 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. దీంతో శంకర్‌రెడ్డి పేరుపై రెండు ఎకరాల భూమి రికార్డులో నమోదు అయి పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయి. మిగతా నాలుగు ఎకరాలకు సంబంధించి వివాదం కొనసాగుతూనే ఉన్నది. అయితే అప్పటి నుంచి నాలుగు ఎకరాల భూమికి సంబంధించి పట్టాదారు పాసుబుక్‌ల కోసం శంకర్‌రెడ్డి కుమారుడు గంగిరెడ్డి గిరిధర్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు.



## కోలుకున్న కేసీఆర్.. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్‌లో భాగంగా గురువారం సాయంత్రం (ఈ నెల 3న) కేసీఆర్ యశోదా హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్‌లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు. ఆరోగ్యపరంగా కేసీఆర్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

## అందాలతో కాకరేపిన నిధి అగర్వాల్



గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ సోషల్ మీడియాను షేక్ చేయడంలో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ముందు వరుసలో ఉంటుంది. ఎంతో అందంగా రెడీ అయి లేలేత ప్రాయాన్ని కెమెరాలో బంధించి ఆ ఫోటోలను తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేస్తూ నిత్యం ట్రెండ్ అవుతూ ఉంటుంది.అలా ఆమె షేర్ చేసిన ఫొటోల్లో అందాల నిధిని చూసి కుర్రకారు రెచ్చిపోతుంటారు. ఈ అందాన్ని, లేలేత ప్రాయాలు చూసి ఎంజాయ్ చేసేవారు బోలెడంత మంది. ప్రస్తుతం ఆమె ఫొటోస్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమా ఛాన్సుల కోసం తెగ కష్టపడుతున్న ఈ అందాల నిధి.. ప్రస్తుతం రెండు బడా ప్రాజెక్టులతో రెడీ అయింది. పవన్ కళ్యాణ్ హీరోగా వస్తున్న హరిహర వీరమల్లు సినిమాతో పాటు.. మారుతీ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రాబోతున్న రాజాసాబ్ సినిమాలో కూడా నటిస్తోంది.




## ప్రభుత్వ ఉద్యోగం రాలేదని యువతి ఆత్మహత్య

ప్రభుత్వ ఉద్యోగం రాలేదని యువతి ఆత్మహత్య. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రావుల రమేష్ సునీత దంపతులు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బీటెక్ పూర్తి చేసి రెండేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు రాస్తున్న తమ చిన్న కూతురు రావుల ప్రత్యూష(24). అతి తక్కువ మార్కుల తేడాతో పలు ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై, ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రత్యూష.



## ప్రముఖ వ్యాపార వేత్త హత్య... బిహార్‌లో పెను దుమారం

బిహార్ రాష్ట్రం పాట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త, బిజెపి నేత గోపాల్ ఖేమ్కాను ఇంటికి సమీపంలో తుపాకీతో కాల్చి చంపారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నేతను కాల్చి చంపడంతో రాజకీయంగా పెనుదుమారం రేపింది. గోపాల్ ఖేమ్కా అనే వ్యక్తి మగధ ఆస్పత్రికి యజమానిగా ఉన్నాడు. గోపాల్ తన ఇంటికి సమీపంలో ఉన్న హోటల్ వెళ్లి తిరిగి వస్తుండగా ఆయనపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. అతడు ఘటనా స్థలంలోనే చనిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గోపాల్ ఖేమ్కా కుమారుడు గుంజన్ ను కూడా ఆరు సంవత్సరా ల క్రితం ఇదే విధంగా హత్య చేశారు. 2018లో తన ఫ్యాక్టరీ నుంచి గుంజన్ బయటకు వస్తుండగా దుండగులు అతడిని గన్‌తో కాల్చి చంపారు. గోపాల్ హత్య నేపథ్యంలో ప్రతి పక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తోంది. ప్రముఖ వ్యాపార వేత్తను ఇంటికి దగ్గరలో హత్య చేశారని, పాట్నాలో ఇలా ఉంటే మిగితా ప్రాంతాల పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## 70 ఏళ్ల వయసులో భార్యకు విడాకులు ఇచ్చిన వృద్ధుడు

నేటి కాలంలో మన సమాజంలో విడాకులు సర్వ సాధారణం అయ్యాయి. నచ్చితే కలిసి ఉందాం.. లేదంటే విడిపోదాం అనే ధోరణి పెరిగిపోతుంది. మరో ఆశ్చర్యకరమైన అంశం ఏంటంటే.. ఈమధ్య కాలంలో విడాకులు తీసుకుంటున్న వారిలో నడివయసు దంపతుల సంఖ్య ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. అప్పటి వరకు పిల్లల కోసం భాగస్వామిని భరించిన వారు.. బాధ్యతలు పూర్తయిన తర్వాత విడాకులు తీసుకుని వేరువేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ హై కోర్టు 70 ఏళ్ల రిటైర్డ్ టీచర్‌కు విడాకులు మంజూరు చేసింది. పెళ్లైన 42 ఏళ్ల తర్వాత ఆ దంపతులకు డైవర్స్ ఇచ్చింది. ఈ క్రమంలో సదరు టీచర్‌పై అతడి భార్య చేసిన ఆరోపణలు అవాస్తవం అని కోర్టు తేల్చింది. ఆ వివరాలు.. తెలంగాణ హైకోర్టు.. 70 ఏళ్ల రిటైర్డ్ టీచర్‌కు 62 ఏళ్ల అతడి భార్య నుంచి విడాకులు మంజూరు చేసింది. వీరికి 42 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. కానీ సుమారు పాతికేళ్ల నుంచి అనగా 1991 నుంచే వీరిద్దరు విడిగా ఉంటున్నారు. సదరు టీచర్ భార్య.. అతడి మీద అనేక క్రిమినల్ కేసులు పెట్టింది. వరకట్న వేధింపులు కేసుతో పాటుగా 1996 అంటెప్ట్ మర్డర్ కేసు కూడా పెట్టింది. అయితే ఇవన్ని నిరాధార ఆరోపణలని ఈ కేసు తీర్పు సందర్భంగా కోర్టు స్పష్టం చేసింది.